క్లుప్తంగా

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

నందికొట్కూరు: ఆపదలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరుకు లారీ డ్రైవర్ పింజరి హుసేన్ ప్రమాదవశాత్తుతో మరణించడంతో భార్య పింజరి ఖాసీంబీకి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2 లక్షలు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉదయ్‌కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘురెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి


కందిలో సస్యరక్షణ చర్యలను వివరిస్తున్న ఏడీఏ ఆంజనేయ

పాములపాడు: రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి సాధించడమే పొలంబడి ఉద్దేశమని ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయ అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్టకందాల గ్రామంలో పొలంబడి క్షేత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏడీఏ మాట్లాడుతూ నాణ్యమైన పంట ఉత్పత్తి కోసం మిత్ర పురుగులను సంరక్షించడం, పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఓ ఫణీశ్వరరెడ్డి, ఏఈఓ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సిన్‌పై అవగాహన

కొత్తపల్లి: మండల పరిధిలోని నందికుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామస్తులకు బీసీజీ టీకాపై శుక్రవారం టీబీ సూపర్‌వైజర్ చెరుకు రవికుమార్ అవగాహన కల్పించారు. క్షయవ్యాధి లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో వీహెచ్‌ఎస్ అయేషాబేగం, హెల్త్ అసిస్టెంట్ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో 20 మందికి గాయాలు

ఆత్మకూరు: పట్టణంలోని రాజా వీధిలో శుక్రవారం పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. కేవలం గంట వ్యవధిలోనే 20 మందిపై దాడి చేసి గాయపరిచింది. పట్టణ ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ సిబ్బంది హుటాహుటిన చేరుకుని కుక్కను బంధించారు. బాధితులు ఆత్మకూరు వైద్యశాలకు వెళ్లి చికిత్సలు నిర్వహించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలోనే పట్టణంలో కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలిస్తామన్నారు.

అకౌంటింగ్ దినోత్సవం

శ్రీశైలంప్రాజెక్ట్: అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్రంపై సదస్సును నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థులకు వాణిజ్యశాస్త్రం విశిష్టతలను తెలియజేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.బుచ్చయ్య , అధ్యాపకులు షాహిదా, సుబ్రహ్మణ్య శర్మ, రాజన్న పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాములపాడు: మండలంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీ రమేష్‌కుమార్, ఏఈ అబ్దుల్ అబీద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రెండో శనివారం రోజున విద్యుత్ నిర్వహణ, సమస్యల పరిశీలన, నిర్వహణపనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిలిపివేస్తామని వివరించారు.

అన్నప్రసాద వితరణకు పచ్చళ్ల విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఆర్.శ్రీశైలంగౌడ్ పచ్చళ్లను విరాళంగా అందజేశారు. 2 టన్నుల మామిడికాయ, నిమ్మకాయ పచ్చళ్లను ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎస్.వి. మోహన్, పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో అందజేశారు. వీటి విలువ సుమారు రూ.1,40,000 ఉంటుందని తెలియజేశారు.

అమరవీరులకు నివాళి

ఆత్మకూరు: పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం అటవీశాఖ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు ఏపీపీ బాబు రాజేంద్రప్రసాద్, వెంకటరమణ అమరవీరులకు నివాళులర్పించారు. వైద్యశాలలో, వృద్ధాశ్రమంలో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

దుస్తుల పంపిణీ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కె.వి.ఆచారి శ్రీశైలం ప్రభుత్వ బాలుర పాఠశాలలో 30 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆచారిని ఘనంగా సన్మానించారు.


బోయరేవుల సభలో మాట్లాడుతున్న అంబాల ప్రభాకర్‌రెడ్డి,


మాట్లాడుతున్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి


బానుముక్కలలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


చింతలపల్లిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి

జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ ఫలాలు

- ఆయనతోనే గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యం
- ప్రతి మహిళా జగన్, శిల్పా వెంటే
- మీ ఆశీస్సులే శ్రీరామరక్ష
- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ఆత్మకూరు: ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితేనే పేదలకు సంక్షేమ ఫలాలు దక్కుతాయని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని అర్బన్‌కాలనీ సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఓ ప్రజాప్రతినిధి లక్షణం ఏమిటి..? ప్రతి రోజు ఎమ్మెల్యే లాంటి నాయకులను నిందించడం, దుర్మార్గంగా మాట్లాడడం రాజకీయనాయకుడి లక్షణమా..?, గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యంకావాలా..? దుర్మార్గుల పాలన కావాలా..? అని శ్రీశైలం నియోజకవర్గం ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని చెప్పారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక అవినీతి రహిత పాలన జరుగుతున్నది నిజమా..?కాదా..? మీరే చెప్పండి అంటూ మహిళలను ప్రశ్నించారు.

పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యేగా ఆత్మకూరు పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, ఇంకా 36 చోట్ల సీసీ రోడ్లు వేయాల్సి ఉందని శిల్పా అన్నారు. డ్రైనేజీ కాల్వలు, రహదారి అభివృద్ధి దాదాపు 90 శాతం పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం సచివాలయ పరిధిలో రూ.22 కోట్ల 82 లక్షలు ప్రజలకు అందిందని చెప్పారు.

నోటికి వచ్చినట్లు మాట్లాడటం ఎంతవరకు సమంజసం?

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రోజూ నోటికి వచ్చినట్లు దుర్భాషలాడడం ఎంత వరకు సమంజసమని ఎమ్మెల్యే శిల్పా ప్రశ్నించారు. అప్పట్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా గెలిచిన బుడ్డా రూ.18 కోట్లు తీసుకుని టీడీపీలో చేరింది అందరికీ తెలిసిన రహస్యమన్నారు. అధికార పార్టీలో ఉంటూ నీరు -చెట్టు కింద కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారని దుయ్యబట్టారు. తాను పేద ప్రజలకు అండ ఉంటూ మహిళలకు పక్కాగృహాలు, పొదుపులాంటి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా అర్హత ఉంటే చాలు కులం, మతం, రాజకీయాలు చూడకుండా.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. అంతకుముందు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అలాగే లబ్ధిదారుల జాబితా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్ రెడ్డి, పార్వతి, దరగమ్మ, బోయలక్ష్మమ్మ, పువ్వాడ భాస్కర్, రాజగోపాల్, బాలస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బోయరేవులలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

వెలుగోడు: ప్రజలకు రానున్న రోజుల్లో కూడా మరింత మేలు జరగాలంటే రాష్ట్రానికి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బోయరేవుల గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ వైఎస్ జగన్'' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గడిచిన నలుగున్నరేళ్ల పాలనలో బోయరేవుల గ్రామంలో నగదు బదిలీ రూపంలో రూ.24.9 కోట్లు లబ్ధి చేకూరుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముంతల విజయభాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రమణ, ఎంపీపీ లాలం రమేష్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: టీడీపీ నాయకుల బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం మండలకేంద్రమైన జూపాడుబంగ్లా సచివాలయం-1 పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కి 'జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. జూపాడుబంగ్లా సచివాలయం-1 పరిధిలో 38 సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.18.25కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, నాయకులు మండడి సతీష్‌రెడ్డి, తర్తూరు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, సూదిరెడ్డి రమేష్‌రెడ్డి, బాలస్వామి, గోవిందు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనతోనే రాష్ట్రం సుభిక్షం

నందికొట్కూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవియాదవ్, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలని అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించి, వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకరరెడ్డి, మాండ్ర వేదవతమ్మ, రవీంద్రనాయుడు, సుధాకరరెడ్డి, శాతనకోట సర్పంచ్ జనార్దన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు: రాష్ట్రంలో ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తూ సంక్షేమ పథకాలకు చిరునామాగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బానుముక్కల గ్రామంలో నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు అధ్యక్షన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలో 33 పథకాలకు సంబంధించి ఖర్చు చేసిన రూ.14,89,50,877 వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు కోట్ల చంద్రారెడ్డి, వరప్రసాద్, చింతల నారాయణ, చెలిమిల్ల ఎంపీటీసీ సురేష్, జేసీఎస్ మండల కన్వీనర్ నాగరాజు, మద్దూరు సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టాలి

మహానంది: అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ అన్నివర్గాల వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి తెలిపారు. మహానంది మండలం అబ్బీపురంలో శుక్రవారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, సర్పంచ్ షేక్ జమాల్‌బీ, మాజీ సర్పంచ్ బండి రమణయ్య, వ్యవసాయ సలహామండలి చైర్మన్ శరభారెడ్డి, మాజీ ధర్మకర్త బండి శ్రీనివాసులు పాల్గొన్నారు. బండిఆత్మకూరు మండల కేంద్రం సచివాలయం -2 పరిధిలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య, వైస్ ఎంపీపీలు మధురాణి, మాజీ సర్పంచ్ సుజాతమ్మ, ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళారెడ్డి పాల్గొన్నారు.


బొల్లవరంలో జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ, అధ్యక్షుడు, నాయకులు

మళ్లీ జగనన్నే రావాలి

నందికొట్కూరు: పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలోని 3వ వార్డు, 24వ వార్డులో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. మున్సిపల్ చైర్మన్‌తో పాటు కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు మంగలి కృష్ణ, చాంద్‌బాషా వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రహత్, ఇంటింటికీ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలో ప్రజలకు అవగాహన కల్పించారు. 3వ సచివాలయం పరిధిలో రూ, 47 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిన్నరాజు, హామీద్, రవూఫ్, కో ఆప్షన్ సభ్యులు గఫార్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉస్మాన్ బేగ్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి తావులేకుండా పథకాల అమలు

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలతలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నందికుంట గ్రామ సచివాలయం వద్ద సర్పంచు నిత్యలక్ష్మీదేవి, ఎంపీడీఓ మేరి అధ్యతన పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వివిధ అభివృద్ధి పనులకు గాను రూ.1,28,15,000లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బాలరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, కో-ఆప్టెడ్ సభ్యుడు మహమ్మద్‌గౌస్, జేసీఎస్ కన్వీనర్ నాగలక్ష్మీరెడ్డి,ఎ ఽ్రమఠం సర్పంచు బాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సామాజిక న్యాయం సాధ్యం

పగిడ్యాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యమని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డిలు అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లక్ష్మాపురం సచివాలయం-1లో సర్పంచ్ సుజాత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి సమతయశోదర, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ ఉస్మాన్‌బాషా, ఉప సర్పంచ్ షాజహాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిడుతూరు: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని చింతలపల్లి గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ చైర్మన్ నాగతులసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబీరసూల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జూపాడుబంగ్లాలో ఇళ్లవద్దకెళ్లి ఏపీ కి జగనే ఎందుకు కావాలో వివరిస్తున్న నాయకులు


అల్లూరులో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న మండల నాయకులు


లక్ష్మాపురంలో మాట్లాడుతున్న పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి


నందికుంటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

మిడుతూరు: విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషిచేయాలని డీఈఓ సుధాకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాడు- నేడు పనుల పురోగతిని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషిచేయాలన్నారు. పదో తరగతిలో వెనుకబడిన వారి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ రామిరెడ్డి, ఎంఈఓ -2 శ్రీనాథ్, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం సాయితిమ్మయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సలీంబాషా, కేజీబీవీ ఇన్‌చార్జ్ ఎస్‌ఓ ఉమాగైర్వాణి తదితరులు పాల్గొన్నారు.


కస్తూర్బా బాలికల విద్యాలయం తనిఖీ చేస్తున్న డీఈఓ సుధాకర్ రెడ్డి

నిబంధనలు పాటించాలి

నందికొట్కూరు: బాణసంచా దుకాణదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన బాణ సంచాల దుకాణాలను పరిశీలించారు. సీఐ విజయభాస్కర్‌ను, ఎస్ఐ ఎన్వీ రమణ, తహసీల్దార్ రాజశేఖర్ బాబు ఉన్నారు.

సత్వర న్యాయం అందించడమే పోలీసుల కర్తవ్యం

పగిడ్యాల: స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల కర్తవ్యమని ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు కొద్ది సమయమే ఉన్నందున ఇప్పటి నుంచి ట్రబుల్ మాంగర్స్‌పై పోలీసులు దృష్టి సారించాలన్నారు. అలాగే రౌడీషీటర్ల కదలికలను గమనిస్తూ, వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. కేసుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరించారు. స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా మాట్లాడి సమస్యలను తెలుసుకుని న్యాయ సహాయం అందించాలని సూచించారు. తనిఖీలో స్టేషన్ ఎస్ఐ నాగార్జున, ఏఎస్ఐ కృష్ణుడు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

శనగల బసవన్నకు పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలోని శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయప్రాంగణంలోని శనగన బసవన్నగా పేరుపొందిన నందీశ్వరునికి త్రయోదశి సందర్బంగా శుక్రవారం పరోక్షసేవగా విశేషపూజలను నిర్వహించారు. మొత్తం 35మంది భక్తులు పరోక్షసేవగా నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ డి.పెద్దిరాజు, ఏఈఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళావేదికపై ఎన్‌టీఆర్ జిల్లాకి చెందిన కనకలక్ష్మీ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ప్రదర్శించారు. చరిత, భువన, కల్యాణి, బిందుశ్రీ, పావని, భవిష్య తదితరులు నృత్యప్రదర్శన ప్రదర్శించారు. అలాగే రెండవ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాకు చెందిన ఎం.నాగమణి బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు.

మహానందీశ్వరుడికి పల్లకీ సేవ

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి దంపతులకు పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, అర్చకులు స్వామి ,అమ్మవార్లకు విశేష అలంకరణ చేశారు.

నందీశ్వరుడికి అభిషేకం

మహానందిలో కొలువైన శ్రీ నందీశ్వరస్వామికి బహుళ త్రయోదశి పురస్కరించుకుని శుక్రవారం అభిషేకం పూజలు వైభవంగా నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, అలంకార పూజ, హారతులు చేపట్టారు.

ప్రభుత్వాసుపత్రుల్లో కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు

వెలుగోడు: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల్లో అనేక మార్పులు చేశారని, కార్పొరేట్‌కు దీటుగా సదుపాయాలు కల్పిస్తున్నారని ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం సీహెచ్‌సీని ఎమ్మెల్యే శిల్పా తనిఖీ చేశారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఇటీవల నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించి సహజ కాన్పులు చేస్తున్నారు. ఇటీవల సిజేరియన్ కాన్పు చేయించుకున్న బాలింతలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి వారికి ప్రోత్సాహకంగా రూ.2 వేల చొప్పున నగదును అందజేశారు. అనంతరం అనారోగ్యం బారినపడి కోలుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బాషాను, గుండె ఆపరేషన్ చేయించుకున్న కరిముల్లా, కంటి ఆపరేషన్ చేయించుకున్న అల్తాఫ్ తండ్రి షఫీవుల్లా ను పరామర్శించారు. పట్టణంలోని గొల్ల చిన్న ఆంజనేయులు నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.


సీహెచ్‌సీలో బాలింతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

రోఖియాబీ దర్గా సందర్శన:

ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పట్టణంలోని రోఖియాబీ దర్గాను సందర్శించి మొక్కులు చెల్లించారు. దర్గా పునర్ నిర్మాణ పనులకు రూ.30 లక్షల నిధులను ఎమ్మెల్యే విడుదల చేశారు. పనులపై దర్గా కమిటీ సభ్యులతో శిల్పా సమీక్షించారు. పక్కనే ఉన్న మార్కెట్ యార్డు నిర్మాణ పనులపై సమీక్షించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేశం తిరుపంరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, సర్పంచ్ వేల్పుల జయపాల్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, మండల కార్యదర్శి కే. రామ్మోహన్‌రెడ్డి, అమీర్ అలీఖాన్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

హిందూ సంప్రదాయాలను ఆచరించాలి

జూపాడుబంగ్లా: సనాతనమైన హిందూధర్మ సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కృష్ణపీఠాధిపతి పాండురంగానంద భారతి స్వామిజీ, రాధాపీఠాధిపతి రుక్మిణీమాతాజీ, అత్రీ పీఠాధిపతి అనంతనంద భారతి స్వామిజీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సమరసత సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో అలువాల బాలయ్యశెట్టి, రామాంజనేయులు, శ్రీనివాసులు, రామ్మోహన్‌రావు, చిన్నలక్ష్మన్న, తర్తూరు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

ఆత్మకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, కోఆప్షన్ సభ్యుడు రషీద్, పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని అర్బన్‌కాలనీ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోయలక్ష్మమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య సేవలు

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం 104 వాహనం ద్వారా వైద్యసేవలు అందిస్తుందని ఈ వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు దీపానాగవేణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జీ.వీరాపురం, పాలెంచెరువు గూడెంలో వైద్య శిబిరం నిర్వహించారు.

మిరప పంట పరిశీలన

మిడుతూరు: మండలకేంద్రంలో మిరప పంటను జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు శుక్రవారం పరిశీలించారు. మిరప సాగులో సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ అధికారి చందన, అగ్రికల్చర్ అసిస్టెంట్ అశోక్ పాల్గొన్నారు.

మహానందీశ్వరస్వామి సన్నిధిలో అడిషనల్ కమిషనర్

మహానంది: మహానందీశ్వరస్వామి సన్నిధిలో శుక్రవారం రాత్రి మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ అడిషనల్ కమిషనర్ సమీర్‌కుమార్, కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి ఆలయ అధికారులు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి స్థానిక అలంకార మండపంలో వేదాశీర్వచనం చేశారు.

మహానందిలో గో నివాసం ప్రారంభం

మహానందిలో నంద్యాల మండలం పొన్నాపురం కాలనీకి చెందిన తిరుమలగౌడ్, కళావతమ్మ దంపతుల ఆధ్వర్యంలో రూ. 6 లక్షలు వెచ్చించి నిర్మించిన గోనివాసం షెడ్డును ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.

మహానందీశ్వరుడి దీక్ష కోసం వస్త్రాలు విరాళం

దక్షిణ భారతదేశంలో ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో కొలువైన శ్రీ మహానందీశ్వరస్వామి దీక్షాధారణ చేసే భక్తుల కోసం రూ. 50వేల విలువైన వస్త్రాలను దాతలు విరాళంగా అందించారు. హైదరాబాద్ నగరానికి చెందిన పవన్‌కుమార్ పాణి, నాగేంద్రపాణి ఆధ్వర్యంలో వస్త్రాలు అందించారు. ఈ మేరకు వారు శుక్రవారం పంపించిన వస్త్రాలకు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు రవిశంకర అవధాని, ముఖ్య అర్చకులు రాజారత్తయ్యబాబుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు చేపట్టారు.

శ్రీచెన్నకేశవస్వామి ఆలయానికి ఎమ్మెల్యే విరాళం


శ్రీచెన్నకేశవ స్వామిదేవాలయానికి రూ.లక్ష విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు: నల్లకాల్వ గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామిదేవాలయం నిర్మాణం కోసం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వాహకులకు నగదును అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసగౌడ్, సుబ్బారెడ్డి, బోనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధికారుల సూచనలు పాటించాలి

పాములపాడు: అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఏడీఏ ఆంజనేయ సూచించారు. శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రఘురామిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వెలుగోడులో ఏఓ పవన్‌కుమార్, కొత్తపల్లిలో వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రం అధికారి హేమలత ఆధ్వర్యంలో సలహామండలి సమావేశన జరిగింది.